ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి

పంట మార్పిడిలో పామ్ ఆయిల్ సాగుకు ప్రాధాన్యతనివ్వాలి

చేవెళ్ల... జూలై 14(వాయిస్ టుడే)షాబాద్ మండలం పెద్దవేడు గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య. ఎమ్మెల్యే మంత్రి నీ శాలువా వేసి, పుష్పగ్రూచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటీ, నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బంగారు, వెండి పథకాలు సాధించిన కివి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు.

వరంగల్ (వాయిస్ టుడే) జూలై 14: వరంగల్ అండర్ రైల్వే గేట్ కివీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వాకో కిక్ బాక్సింగ్ లో బంగారు మరియు వెండి పతకాలు సాధించారు. ఈ నెల మహబూబ్ నగర్ జిల్లా పసుల కిష్టరెడ్డి ఫంక్షన్ హాల్ లో వాకో కిక్ బాక్సింగ్ వారు నిర్వహించిన, రాష్ట్ర స్థాయి వాకో కిక్ బాక్సింగ్ (కాడెట్స్ మరియు జూనియర్స్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది,

ఈ పోటీలకు గాను 25 జిల్లాల నుండి 800 విద్యార్థిని విద్యార్థులు హాజరు అయినారు, ఇందులో వరంగల్ జిల్లా కరిమాబాద్ లోని కివి పబ్లిక్ హైస్కూల్, విద్యార్థిని విద్యార్థులకు పాయింట్ ఫైట్ %ఉ% కటాస్ విభాగంలో బంగారు %ఉ% వెండి పథకాలు సాదించడం జరిగినది.పథకాలు సాధించిన వారిలో యస్. సాత్విక్ బంగారు పథకం జే. లలిత్ వెండి పథకం సాదించారు. పథకాలు సాధించిన విద్యార్థుల ను కివి పబ్లిక్ హైస్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదెవర ప్రవీణ్ కుమార్, కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ. రణదీప్, జి.వైష్ణవి లు అభినందిచారు

ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ మరియు సాక్స్‌ల పంపిణీ

వరంగల్ (వాయిస్ టుడే) జూలై 14 : ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మట్టెవాడ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గోపి, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, వరంగల్ వాస్తవ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త, వెంకటేశ్వర గార్డెన్ యజమాని శ్రీరామ్ లు సోమవారం నాడు పాఠశాల లోని 150 విద్యార్థులకు స్కూల్ షూస్ మరియు సాక్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గోపి, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, వెంకటేశ్వర గార్డెన్ యజమాని శ్రీరామ్ , పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, ఏవివి విద్యాసంస్థల కార్యదర్శి డా. చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, స్థానిక నాయకులు పులుగం సదానందం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

తొర్రూరు, జులై 14 వాయిస్ టుడే : తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న చప్పిడి వెంకటేశ్వర్లు (58) సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన వెంకటేశ్వర్లు ఖమ్మంలో స్థిర నివాసం ఏర్పరచుకొని అక్కడే ఉంటున్నాడు. సాధారణ బదిలీల్లో భాగంగా 1-8-2024 లో ఖమ్మం ఉమెన్స్ కళాశాల నుంచి తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై విచ్చేశారు. గత కొన్ని నెలలుగా గుండె, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. సోమవారం కళాశాలలో అధ్యాపకులు అధ్యాపకేత బృందం విద్యార్థులు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుపై అసత్య ఆరోపణలుకు నిరసనగా డిప్యుటీ సీఎం బట్టి విక్రమార్క దిష్టి బొమ్మ దహనం

వరంగల్ (వాయిస్ టుడే) జూలై 14: డిప్యూటీ సి యం బట్టి విక్రమార్క బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు పై చేసిన అసత్య ఆరోపణల కు నిరసన గా భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేర రామచంద్రరావు కి వెంటనే క్షమాపణ చెప్పాలి అనే డిమాండ్ తో వరంగల్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తా లో వరంగల్ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేస్తూ సోమవారం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. కార్యక్రమం లో ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పై అనుచిత వాక్యాలు చేసిన బట్టి విక్రమార్క దళిత ద్రోహి అని అంబేద్కర్ ని అవమానించిన పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ అని, వెంటనే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి క్షమాపణ చెప్పని ఎడల బట్టి విక్రమార్క ఇంటిని ముట్టడి చేస్తామని అన్నారు. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ మాట్లాడుతూ ఎలక్షన్లు రాగానే కాంగ్రెస్ పార్టీ కీ మొట్ట మొదట గుర్తుకు వచ్చేది దళితులు అని చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు పరిపాలన చేస్తుందని రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెప్తామని రాష్ట్ర అధ్యక్షుల పై అనుచిత వాక్యాలు చేసిన భట్టి విక్రమార్క ఎట్ల రాయితీయ లేనోడు గూట్లే రాయితీస్తాడా వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఇన్చార్జ్ రామిండ్ల బాబురావు మాట్లాడుతూ మీ పార్టీ లోని అంతర్గత పోరును మీరు ముందు పరిష్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గురించి మాట్లాడాలని నోరు అదుపులో పెట్టుకోకపోతే రానున్న ఎలక్షన్ లో మీకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఎస్సి మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పై అనుచిత వాక్యాలు చేసిన బట్టి విక్రమార్క దళిత ద్రోహి అని వేముల రోహిత్ అనే వ్యక్తి దళితుడు కానే కాదనీ రేపు రానున్న స్థానిక ఎలక్షన్ల కోసం ఇప్పుడుసవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా , వన్నాల వెంకటరమణ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, బైరి శ్యామ్ ,కుచన క్రాంతి, గాందే నవీన్,ఎస్సీ మోర్చా హనంకొండ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పోలెపాక జనార్దన్, జిలకర వీరస్వామి,దామెర సదానందం, మైదం వీరస్వామి, ఊసిల్ల దయాకర్, తగరపు బాబు, మేకల రాజు, గబ్బెట ప్రవీణ్, సొరంరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్ల కాపరులకు పరమార్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి జూలై 14: కొదురుపాక లో గొర్లు దొంగతనం జరగా గొర్ల కాపరులను పరామర్శించిన రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ లికొదురుపాక గ్రామంలోని గొర్లు దొంగతనం చేశారని తెలువంగానే వారి వద్దకు వెళ్లి వాళ్ల బాధలు తెలుసుకొని ఎస్సై తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని దొంగలించిన గోర్లు తొందరగా పట్టుకోవాలని కోరారు.

స్పందన నాట్య కళామండలి హుజూర్ నగర్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 14 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని ప్రజాభవన్ లో స్పందన నాట్యకళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ రికార్డ్ అవార్డ్ గ్రహీత కళాకారుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్యకళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టే వెంకటరామయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు మాట్లాడుతూ... తెలంగాణలో కలలు కళాకారులు ఐదు శతాబ్దాలుగా నాటకాలతో ప్రజలలో మార్పులు తీసుకొచ్చారని మనోవికాసానికి కలలు ఎంతో ప్రాధాన్యత ఇస్తాయని తెలియజేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో అనేక మంది కళాకారులు రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడం గర్వకారణం అని, పౌరాణిక జానపద చారిత్రక సాంఘిక నాటికలు నాటకాలు ఏకపాత్రాభినయాలు నృత్య రూపకాలు నుత్యాలు అనేక ప్రదేశాలలో ప్రదర్శించి అవార్డులు రివార్డులు పొంది పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో విజేతగా నిలిచిన సూర్యాపేట జిల్లా హుజూనగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు స్పందన నాట్య కళామండలి పుష్ప కిరీటం శాలువా మెడల్ షీల్డ్ సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల రామకృష్ణప్రసాద్ గోపనబోయిన వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ బలరాంరెడ్డి ప్రముఖ కళాకారులు కంబాల శ్రీనివాస్ ధర్మూరి వెంకటేశ్వర్లు దొంతగాని సత్యనారాయణ గోపు చెలినమ్మ సోమగాని రామన్న ,కోలా శ్రీనివాస్, చిలకరాజు లింగయ్య, కొట్టు రాము వేల్పుల మోష, ఇందిరాల శ్రీనివాస్ కళాకారులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో గడేపల్లి ఎస్సైకి ఘన సన్మానం

హుజూర్ నగర్ జులై 14 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో. గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో.. ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు. పద్మశ్రీ మందకృష్ణ మాది సుదీర్ఘ పోరాటం తర్వాత,ఎందరో మాదిగ అమరవీరులు ప్రాణ త్యాగం ఫలితంగా. ఎస్సీ వర్గీకరణ జరిగిందని, సాధించిన వర్గీకరణ ఫలాలను పొందాలి అంటే చదువులలో, ఉద్యోగాలలో,రాజకీయాలలో, ఆర్థిక విషయాలలో పురోగతి సాధించాలని, అన్నారు ఈ సందర్భంగా ఎస్ఐ చలి కంటి నరేష్ మాట్లాడుతూ యువత చదువుల్లో ముందుండాలని మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని ఎస్సై నరేష్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంల ఉద్యమకారుల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు. కోట వీరస్వామి, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గుండెపంగు అభిషేక్, ఉపాధ్యక్షులు చిలక సైదా బాబు, దూరేవినోద్, ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, ఎం జె పి మండల అధ్యక్షులు బరిగెల విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి అలంపల్లి శేఖర్, ఎం ఎస్ పి కన్వీనర్ కొత్తపల్లి పవన్, అబిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు రేవూరి సాయికిరణ్, మచ్చ విజయ్, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్

తొర్రూరు, జులై 14 వాయిస్ టుడే : సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో తొర్రూరు కు చెందిన మువ్వా డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ చిన్నారులు ఔరా అనిపించారు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ, జేబీ కల్చరల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో తాజాగా వరంగల్ లో సకల కళా సంబరాలు%-%2025 పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో భాగంగా తొర్రూర్ కు చెందిన మువ్వా డ్యాన్స్ అకాడమీ చిన్నారులు 1116 మంది నృత్యకారులతో కలిసి నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు. కళాభిమానుల నడుమ ప్రదర్శించిన పేరిణి సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థుల ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ బాధ్యులు పీవీ అశోక్ కుమార్, నిర్వాహకులు జడల శివలు నృత్య గురువు రాజేందర్, విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.

సెల్లార్లలో షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకొని పార్కింగ్ సమస్యకు పరిష్కారం చూపించాలి

పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

వాయిస్ టుడే ప్రతిని ధి జూలై 15 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో వాహనాల పార్కింగ్ స్థలము ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రాంతం వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. బాలలింగం అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి వ్యాపారస్తుల కూడలిలో పార్కింగ్ స్థలం లేక చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు వినియోగదారులు వారి వారి అవసరాలకు సంబంధించిన నిత్యవసర సరుకులు, ఇతరత్రాల ఎన్నో రకాల వస్తువులు కొనుగోలు చేయడానికి హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండల గ్రామాల ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారని, వినియోగదారులు వారు తీసుకొచ్చిన వాహనాలను దుకాణం ముందు బండి పెట్టి తనకు అవసరం ఉన్న సరుకులు దుకాణాల్లో కొనుక్కొని బయటకు వచ్చేసరికి పోలీసులు వచ్చి బండి ఫోటోలు కొట్టుకొని పోతున్నారని, వినియోదారులు ఫైన్ కడుతున్నారని, ఇందువలన హుస్నాబాద్ చుట్టూ పక్కల గ్రామాల , పట్టణ వినియోగదారులు దుకాణం ముందు బండి పెట్టడానికి భయపడుతున్నారని వాపోయారు. పోలీస్ వారు ఏటు నుంచి వచ్చి బండి ఫోటోలు కొట్టి పోతున్నారని ఆందోళనకు గురి

అవుతున్నారన్నారు. వినియోదారులు దుకాణంలో సామాను కొనుక్కో వాలా? లేక బండికి ఫైన్ పడుతుందా అని ఆలోచించడమా? అనే పరిస్థితి ఉన్నది కావున దయచేసి హుస్నాబాద్ పట్టణంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసే వరకు వాహనాలకు ఫోటోలు కొట్టి ఫైన్ వేయకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడం వలన ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు వెంటనే ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈరోజు హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేనందున మేనేజర్ కు , హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో ఏసీపికి వినతిపత్రం సమర్పించారు. హుస్నాబాద్ ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్, పోలీస్ అధికారులు హుస్నాబాద్ ప్రధాన రహదారి వెంట ఏదైనా ఒక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే , రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమంతుల నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.